Let the mind manage the body
Que l'esprit gère le corps

# TELUGU
(Subject code No. P180)

Index Number: ..........................................................................................................................

# MAURITIUS EXAMINATIONS SYNDICATE

## Primary School Achievement Certificate Assessment 2024

**Time: 1 hour 45 minutes** **Total Marks: 100**

mauritiusexaminationssyndicate

**INSTRUCTIONS TO CANDIDATES**

1. Check that this assessment booklet contains **9** questions printed on **17** pages.
2. Write your Index Number on the assessment booklet in the space provided above.
3. You should not use red, green or black ink in answering questions.
4. Write all your answers clearly in the assessment booklet.
5. Attempt **all** questions.


| Question | Marking | | | Revision | | | Control | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | Marks | | Sig | Marks | | Sig | Marks | | Sig |
| 1A | | | | | | | | | |
| 1B | | | | | | | | | |
| 2A | | | | | | | | | |
| 2B | | | | | | | | | |
| 3 | | | | | | | | | |
| 4A | | | | | | | | | |
| 4B | | | | | | | | | |
| 5A | | | | | | | | | |
| 5B | | | | | | | | | |
| 6 | | | | | | | | | |
| 7A | | | | | | | | | |
| 7B | | | | | | | | | |
| 8 | | | | | | | | | |
| 9 | | | | | | | | | |
| **Total** | | | | | | | | | |
| **Sig (HoG)** | | | | | | | | | |

© Mauritius Examinations Syndicate

Marks


**Question 1A (5 marks)**

**ఈ కింది బొమ్మల పేర్లు రాయండి.**




మేజా


______________________




______________________




______________________



______________________



______________________



______________________

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |



Please turn over this page

Marks

**Question 1B (5 marks)**

**కింది ప్రతి వాక్యాన్ని సరియైన బొమ్మతో జతపరచండి. మీ కోసం ఒకటి చేయబడింది.**

కుక్క దారిలో నడుస్తున్నది.


అమ్మాయిలు ఆట ఆడుతున్నారు.


మా అక్క పుస్తకం చదువుతున్నది.


రవి రొట్టె తింటున్నాడు.


మా నాన్న కూరగాయలు కొంటున్నాడు.


చెట్టు మీద పళ్లు ఉన్నాయి.













| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

Marks

**Question 2A (10 marks)**

**ఈ కింది ప్రతి వాక్యం పూరించటానికి సరియైన జవాబును సూచించే అక్షరానికి సున్న చుట్టండి.**

**ఉదా:** అంజన ......................... అమ్మాయి.

అ. తెలివి ఆ. తెలివిగా

(ఇ.) తెలివైన ఈ. తెలివైనది

---

౧. అది ఒక పెద్ద మేజా. ......................... మీద చాలా పళ్లు ఉన్నాయి.

అ. అది ఆ. దాని

ఇ. దీని ఈ. వీటి

౨. గత వారం మా మామగారు ఒక అందమైన బొమ్మ ......................... .

అ. గీశారు ఆ. గీశాడు

ఇ. గీసింది ఈ. గీశాం

౩. శ్రీను రోజు ......................... బట్టలు వేసుకుంటాడు.

అ. శుభ్రంగా ఆ. శుభ్రమైన

ఇ. శుభ్రమైనది ఈ. శుభ్రం

౪. నేను తోటలో ఒక చిన్న పిల్లి......................... చూశాను.

అ. కి ఆ. చేత

ఇ. లో ఈ. ని

Marks

౫. రేపు ఆమె పనికి .........................?

అ. వస్తుందా　　ఆ. వచ్చి

ఇ. వస్తూ　　ఈ. వచ్చే

౬. మీ కుటుంబంలో ......................... మంది ఉన్నారు?

అ. ఎన్ని　　ఆ. ఎన్నో

ఇ. ఎంత　　ఈ. కొన్ని

౭. ......................... మా గ్రామంలో ఒక కార్యక్రమం జరిగింది.

అ. రేపు　　ఆ. ఎల్లుండి

ఇ. మొన్న　　ఈ. ప్రస్తుతం

౮. అబ్బాయి చెట్టు ఎక్కిన ........................ లీచీపళ్లు కోశాడు.

అ. ముందు　　ఆ. తర్వాత

ఇ. వెనక　　ఈ. పక్క

౯. పూర్వం వాళ్లు నదిలో బట్టలు ........................ .

అ. ఉతికేవాళ్లు　　ఆ. ఉతుకుతారు

ఇ. ఉతుకు　　ఈ. ఉతికారు

౧౦. మా మిత్రుడు చేసిన పని ........................ ఉంది.

అ. కఠినమైన　　ఆ. కఠినం

ఇ. కఠినమైనది　　ఈ. కఠినంగా

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

Marks

**Question 2B (5 marks)**

**ఈ కింది ప్రతి వాక్యం పూరించటానికి సరియైన జవాబును సూచించే అక్షరానికి సున్న చుట్టండి.**

౧. మా అక్కకు దెబ్బ తగిలింది. ఆమె ................. .

అ. ఏడుస్తున్నది    ఆ. చదువుతున్నది

ఇ. రాస్తున్నది    ఈ. తింటున్నది

౨. వాన కురుస్తున్నది. నీ ........................ తీసుకో!

అ. కలం    ఆ. గిన్నె

ఇ. గొడుగు    ఈ. కాగితం

౩. నేను నా పరీక్షలు పాసు అయ్యాను. నాకు చాలా ........................ కలుగుతున్నది.

అ. సంతోషం    ఆ. భయం

ఇ. కోపం    ఈ. ఆకలి

౪. మా అన్నకు జ్వరం వచ్చింది. అతను ........................ దగ్గరకు వెళ్తున్నాడు.

అ. దర్జీ    ఆ. డాక్టరు

ఇ. పంతులమ్మ    ఈ. తోటమాలి

౫. సెలవులలో వాళ్లు ఒక తెలుగు సినిమా ........................ .

అ. పరుగెత్తుతారు    ఆ. కడుగుతారు

ఇ. వండుతారు    ఈ. చూస్తారు

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |



Please turn over this page

**Question 3 (10 marks)**

**కింది పోస్టరు చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**సుయాక్ ప్రభుత్వపు బడి**

**కథా రచన పోటీ**

సుయాక్ ప్రభుత్వపు బడి ఒక కథా రచన పోటీ ఏర్పాటు చేస్తున్నది.

ఈ పోటీలో ఆరో తరగతి పిల్లలు పాల్గొనాలి.

పిల్లలు కింద ఇచ్చిన వాటిలో ఏదైన ఒక దాని గురించి రాయగలరు.

1. మా కుటుంబం

   *లేదా*

2. నా పిల్లి

**తేదీ:** సోమవారం ౨౦౨౪ జూన్ ౧౭ తేదీన

**సమయం:** ౧౦:౦౦ గంటలనించి ౧౧:౦౦ గంటల వరకు

**స్థలం:** బడి హాలు

**తొలి బహుమతి**: ౨౦౦౦ రూపాయిలు

**రెండో బహుమతి**: ౧౫౦౦ రూపా  యిలు

**మూడో బహుమతి**: ౧౦౦౦ రూపాయిలు

ఈ పోటీలో పాల్గొనటానికి పిల్లలు మే ౩౧ తేదీ వరకు పంతులమ్మ – శ్రీమతి సీమకు తమ పేర్లు  ఇవ్వాలి.

౧. ఈ పోటీని ఏ బడి ఏర్పాటు చేస్తున్నది? [1]

..........................................................................................................................

Marks

౨. ఈ బడి ఏ పోటీ ఏర్పాటు చేస్తున్నది? [1]

..........................................................................................................................

3. ఈ పోటీలో ఎవరు పాల్గొనగలరు? [1]

..........................................................................................................................

౪. పిల్లలు దేని గురించి రాయగలరు? ఒక జవాబు రాయండి. [1]

..........................................................................................................................

౫. ఈ పోటీ ఎప్పుడు జరుగుతుంది? [1]

..........................................................................................................................

౬. ఈ పోటీ ఎన్ని గంటలకు జరుగుతుంది? [1]

..........................................................................................................................

౭. ఈ పోటీ ఎక్కడ జరుగుతుంది? [1]

..........................................................................................................................

౮. తొలి బహుమతి ఏమిటి? [1]

..........................................................................................................................

౯. పోటీలో పాల్గొనటానికి పిల్లలు ఎవరికి తమ పేర్లు ఇవ్వాలి? [1]

..........................................................................................................................

౧౦. పోటీలో పాల్గొనటానికి పిల్లలు ఏ తేదీ వరకు తమ పేర్లు ఇవ్వాలి? [1]

..........................................................................................................................

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |



Please turn over this page

Marks

**Question 4**

**కింది కథ శ్రద్ధగా చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

రమణగారు మాపు అనే గ్రామంలో ఉండేవారు. ఒక రోజు ఆయన తన సేవకుడికి రెండు పెద్ద మామిడిపళ్లు ఇచ్చారు. "రామూ, ఈ మామిడిపళ్లను కోయి! నా మిత్రుడు కవి వస్తూనే ఉన్నాడు. అతనికి మామిడి పళ్లు తినటానికి ఇస్తాను" అని చెప్పారు రమణగారు. మామిడిపళ్లను కోసిన తర్వాత రాము ఒక ముక్క తిన్నాడు. అది చాలా తియ్యగా ఉంది! కాబట్టి అతను అన్నీ తిన్నాడు.



అంతలోనే "రామూ, మామిడిపళ్లను తీసుకుని రా!" అని రమణగారు అంటూ అతన్ని పిలిచారు. పాపం రామూ! రమణగారు అతనితో కోపపడతారని రాముకు భయం కలిగింది. ఇప్పుడు అతను ఏం చేయాలి?

హఠాత్తుగా రాముకు ఒక ఆలోచన వచ్చింది. "రమణగారూ! కత్తి చాలా చిన్నది. నేను దానితో మామిడిపళ్లను కోయలేకపోతాను" అని చెప్పాడు రాము.

"ఉండు! నేను వంటగదిలోకి వెళ్లి ఒక పెద్ద కత్తి తీసుకుని వస్తాను" అని చెప్పారు రమణగారు.

ఆ సమయంలోనే రాము దారిలో వస్తున్న కవిగారిని చూశాడు. "కవిగారూ! రమణగారు మీతో చాలా కోపంగా ఉన్నారు. ఆయన కత్తి పట్టుకుని మీకోసం వేచి ఉన్నారు!" అని రాము కవిగారికి చెప్పాడు.

పాపం కవీ! "నిన్న ఆయన నా ఇంటికి వచ్చినప్పుడు, నేను పొరపాటున రమణ చెప్పులను వేసుకున్నాను. ఇంత చిన్న తప్పుకు అతను ఇంత కోపపడతాడని నేను అనుకోలేదు. పోలీసువాళ్లను పిలిచేముందు నేను పారిపోవాలి!" అని కవి అనుకున్నాడు.

అంతలోనే రాము రమణగారి దగ్గరకు వెళ్లి "కవిగారు రెండు మామిడిపళ్లను తీసుకుని పారిపోతున్నారు!" అని అన్నాడు.

Marks

రమణగారు ఇంటి బయటకు వచ్చి పారిపోతున్న తన మిత్రుడిని చూశారు. "ఆగు!" అని అరిచారు. కవిగారు తిరిగి చూసినప్పుడు, చేతిలో పెద్ద కత్తి పట్టుకున్న రమణగారిని చూశారు. కవిగారు గట్టిగా అరిచి పారిపోయారు.

రమణగారు ఇంటికి తిరిగి వచ్చారు. ఆయన రామును పిలిచి, "కవి దొంగ అని నేను ఎన్నడూ అనుకోలేదు" అన్నారు.

**Question 4A (5 marks)**

**సరియైన జవాబును సూచించే అక్షరానికి సున్న చుట్టండి.**

౧. రమణగారు రాముకు మామిడిపళ్లను ..................................... చెప్పారు.

అ. తినమని　　　ఆ. కోయమని

ఇ. దాచిపెట్టమని　　　ఈ. పారవేయమని

౨. రమణగారు పెద్ద కత్తి తీసుకుని రావటానికి .....................................లోకి వెళ్లారు.

అ. పడకగది　　　ఆ. వంటగది

ఇ. తోట　　　ఈ. గ్రామం

౩. మామిడిపళ్లను తినిన తర్వాత రాముకు భయం కలిగింది. ఎందుకంటే ...................................... .

అ. రమణగారికి ఒక కత్తి ఉంది

ఆ. కవిగారికి ఆకలి వేసింది

ఇ. కవిగారు వస్తున్నారు

ఈ. రమణగారు కోపపడతారు

Marks

౪. కవిగారు పారిపోయారు. ఎందుకంటే ...................................... .

అ. రాముకు భయం కలిగింది

ఆ. రాము మామిడిపళ్లను కోస్తున్నాడు

ఇ. రమణగారి చేతిలో ఒక కత్తి ఉంది

ఈ. రమణగారు అతని చెప్పులు వేసుకున్నారు

౫. రాము ...................................... .

అ. తెలివిగలవాడు

ఆ. దయగలవాడు

ఇ. నిజాయితీపరుడు

ఈ. మంచివాడు

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

**Question 4B (10 marks)**

**ఈ కింది ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి.**

౧. రమణగారు ఏ గ్రామంలో ఉండేవారు?

.......................................................................................................................

....................................................................................................................... [1]

Marks

౨. రమణగారు మామిడిపళ్లను కోయమని రాముకు ఎందుకు చెప్పారు?

..........................................................................................................

.......................................................................................................... [1]

౩. మామిడిపళ్లు ఎలా ఉన్నాయి?

..........................................................................................................

.......................................................................................................... [1]

౪. రాము మామిడిపళ్లను కోయలేకపోయాడు అని రమణగారికి చెప్పాడు.

(అ) దానికి రాము ఏ కారణం ఇచ్చాడు?

.......................................................................................................... [1]

(ఆ) రమణగారు దానికి ఏమి చెప్పారు?

.......................................................................................................... [1]

౫. రమణగారు తనతో కోపంగా ఉన్నారని కవిగారు ఎందుకు అనుకున్నారు?

..........................................................................................................

.......................................................................................................... [1]

౬. చివరిలో రమణగారు కవిగారిగురించి ఏమి అనుకున్నారు?

..........................................................................................................

.......................................................................................................... [1]

Marks

౭. **కథలో జరిగినట్టు కింది వాక్యాలను క్రమంలో పెట్టండి.** [3]

| | |
|---|---|
| - రాముకు భయం కలిగింది. | |
| - రాము రమణగారికి కవిగారు పారిపోతున్నారు అని చెప్పాడు. | |
| - రాము మామిడిపళ్లన్నీ తిన్నాడు. | 1 |
| - రాము కవిగారిని చూశాడు. | |

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

Marks

**Question 5A (4 marks)**

**కింది పదాలను క్రమంలో పెట్టి సరియైన వాక్యం రాయండి.**

౧. ఒక – ఉండేది – పూర్వం – పెద్ద – ఇక్కడ – భవనం

.....................................................................................................................

.....................................................................................................................

౨. సంతకు - శనివారం – నాన్నతో – వెళ్తుంది – ప్రతి – ఆమె

.....................................................................................................................

.....................................................................................................................

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

**Question 5B (6 marks)**

**కింది వాక్యాలను పూరించండి.**

౧. అమ్మ నన్ను పిలిచినప్పుడు ..............................................................................

.....................................................................................................................

౨. దొంగను చూసిన తర్వాత ..................................................................................

.....................................................................................................................

౩. వాళ్లు పనికి వెళ్తుండగా ..................................................................................

.....................................................................................................................

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |



Please turn over this page

Marks

**Question 6 (10 marks)**

**ఈ కింది కథలోని ఖాళీలను సరియైన పదాలతో పూరించండి. ప్రతి పదం ఒకే సారి ఉపయోగించాలి.**

| | | | | |
|---|---|---|---|---|
| తర్వాత | కథ | గంట | నన్ను | ఆడుతున్నారు |
| తొమ్మిది | తొలి | ఇష్టం | పంతులమ్మ | అందమైన |

నా పేరు వేదికా. నా వయస్సు ఐదు సంవత్సరాలు. ఈ రోజు బడిలో నా ........................ రోజు. బడిలో ఒక ........................ తోట ఉంది. పిల్లలు అక్కడ ఆటలు ........................ . ఒక పంతులమ్మ వచ్చి ........................ నా తరగతిగదికి తీసుకుని వెళ్లింది. ........................ గంటలు అయింది. బడి ........................ మోగింది. పాఠాలు మొదలుపెట్టటానికి సమయం అయింది. ........................ మాకు కొత్త పుస్తకాలు ఇచ్చింది. ఆవిడ మాకు ఒక మంచి ........................ చెప్పింది. ఆ కథ అంటే మాకు చాలా ........................ . భోజనం చేసిన ........................ మేం ఇంటికి తిరిగి వెళ్లాం. మాకు చాలా ఆనందం కలిగింది.

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

Marks

**Question 7A (5 marks)**

**కింద గీతలున్న పదాలను సరియైన రూపంలో రాయండి.**

౧. అన్నం <u>తిను</u> ముందు చేతులు కడుక్కోవాలి. ....................................

౨. మనం పెద్దలతో <u>మర్యాద</u> మాట్లాడాలి. ....................................

౩. వాళ్ల <u>ఊరు</u>లో తాజా కూరగాయలు లభిస్తాయి. ....................................

౪. వేమన తమ పద్యాలను <u>సులభం</u> భాషలో రాశాడు. ....................................

౫. ఆమె సంచిలో చాలా పుస్తకాలు <u>ఉంది</u>. ....................................

| M |
|---|
| R |
| HG |
| QC |
| CE |

**Question 7B (5 marks)**

**ప్రతి వాక్యం చివర ఇచ్చిన పదాన్ని సరియైన రూపంలో రాయండి.**

౧. మా మామగారికి ఒక .................................... బస్సు ఉంది. (తెలుపు)

౨. అతను ఒక ఉత్తరం .................................... తలపెట్టాడు. (రాయు)

౩. అమ్మ ....................................లో సీసా ఉంది. (చేయి)

౪. ఇప్పుడు సంజన ఒక పాట .................................... . (పాడు)


౫. ఆ తరగతిలో .................................... పిల్లలు ఉన్నారు. (ఐదు)

| M |
|---|
| R |
| HG |
| QC |
| CE |

Marks

**Question 8 (10 marks)**


**ప్రతి బొమ్మకు ఇచ్చిన పదాలతో <u>ఒక వాక్యం రాసి ఒక చిన్న కథ</u> రాయండి.**



పొద్దున – నిద్రలేచు

..........................................................................................


..........................................................................................



ఆ తర్వాత – పళ్లు తోముకొను

..........................................................................................


..........................................................................................



వంటగది – తిను

..........................................................................................

..........................................................................................



గబగబ – తయారు అవు

..........................................................................................

..........................................................................................



చివరికి – బయలుదేరు

..........................................................................................

..........................................................................................

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

Marks

**Question 9 (10 marks)**

**ఈ కింది పదాల సమూహాన్ని ఉపయోగించి 100 పదాలలో ఒక వ్యాసం రాయండి.**

- బడి విహారయాత్రకు వెళ్లు
- ఆలస్యంగా బడి చేరుకొను – ఎందుకు?
- బస్సు వెళ్లిపోయింది.
- ఆ తర్వాత ఏం జరిగింది?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................



Please turn over this page

Marks

| M |
|---|
| R |
| HG |
| QC |
| CE |